ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 17 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 232 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

కాల్పుల్లో మరణించిన నక్సలైట్లు..?
ఇంకా ధృవీకరించని పోలీసు వర్గాలు



## శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్
# గులాంలుగా మారారు

ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు
తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



**చంద్రాపూర్,నవంబర్ 16(అక్షరం న్యూస్):**
శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%ా% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ా% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే
# పరిమితమైంది

పదకొండు నెలల్లో మెరుగైన పాలన
కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 16(అక్షరం న్యూస్):**
గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో

# కిషన్‌రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

## డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది
## మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



వరంగల్,నవంబర్16(అక్షరం న్యూస్):
కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో

## బాజాపా ప్రభుత్వంలో
# అభివృద్ధికి ప్రాధాన్యత

ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
భారత్‌ను అభివృద్ధి చెందిన
దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని



## నేటి నుండి
# గ్రూప్-3 పరీక్షలు..


రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం

# ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ !!
10 మంది చిన్నారులు మృతి
మరో16 మంది చిన్నారులు తీవ్ర గాయాలు



ఝాన్సీ, నవంబర్ 16:
ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పినా ఇప్పుడు

## శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి
# బాంబు బెదిరింపు



## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై
# ఈడీ కొరడా

అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు



# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

న్యూఢిల్లీ, నవంబర్ 16(ఆర్ఎన్ఎ):

ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై
# ఈడీ కొరడా

న్యూఢిల్లీ, నవంబర్ 16: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది. నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ూ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ూ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే
# పరిమితమైంది

నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

## శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్ గులాంలుగా మారారు

పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## కిషన్‌రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

భిన్నమైన వార్తలు వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక అలారం మోగింది. కానీ.. ఆ వార్డులో ఉంచిన అగ్నిమాపక సిలిండర్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సిలిండర్‌లో నింపిన లిక్విడ్‌ను గడువు తేదీ కూడా ముగిసినట్లు తేలింది. అంటే అగ్నిమాపక యంత్రం గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ఈ సిలిండర్లు ఖాళీగా ఉన్నాయని చూపించేందుకు ఇక్కడే ఉంచారు.

## తిరుమలేశుడిని దర్శించుకుంటున్న నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16 /అక్షరం న్యూస్: కలియుగ ఆరాధ్య దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ ఏడు కొండలవాడు మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు
### - మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16 /అక్షరం న్యూస్: ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల అన్నారు. బీఆర్ ఎస్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు చవి చూశారని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటు వేస్తే వారి ఆశలను ఆడియాశలు చేసిందని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్ పార్టీ ప్రజల తరపున చేస్తున్న పోరాటాన్ని చూసి ఆకర్షితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప కార్యదర్శి మాల్యాద్రి నాయుడు, మైనారిటీ నాయకుడు షేక్ ఆరీఫ్, భాస్కర్ గౌడ్, నిజాముద్దీన్, నవాజ్, ఆమీర్ వెంకటేశ్ లు సీతారాం ధూళిపాళ్ల అధ్యక్షతన బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన చేపట్టిన తరువాత ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. ఆరు గ్యారెంటీలను ఇచ్చి ఇప్పుడు నెరవేర్చడంలో వైఫల్యం చెందారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలు ప్రతిపక్షంపై లేనిపోని ఆరోపణలు చేయడం అధికార పార్టీకి తగదన్నారు. ప్రజల తరపున నిరంతరం పని చేసే పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని వివరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి పార్టీ తరపున పని చేస్తుండటంతో ప్రజలు తిరిగి బీఆర్ ఎస్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఇప్పటి వరకు ప్రజలకు ఒరిగిందేమీ లేదని వివరించారు. తిరిగి బీఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, కాలేరు వెంకటేష్, మణికొండ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చిన్నారిపై వీధికుక్కల దాడి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16 /అక్షరం న్యూస్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా వీధికుక్కలు ఇష్టం వచ్చినట్లుగా దాడులకు తెగబడుతున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. పలుచోట్లలో దాడులు చేస్తున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది మాత్రం చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు నిదర్శనమే మైలార్‌దేవ్ పల్లిలో చిన్నారిపై వీధికుక్కల దాడి. వివరాల ప్రకారం.. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన రఫీ, హైసా దంపతులు. వీరికి గులాబ్షా (5)సంతానం. గులాబ్షా శుక్రవారం పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి ఇంటి ముందు ఆడుకుంటుండగా అక్కడే గుంపులుగా ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా చిన్నారి గులాబ్షాపై దాడి చేశాయి. బాలుడు అరువడంతో స్థానికులు గుర్తించి కుక్కలను తరిమికొట్టారు. ఈ దాడిలో పాపకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బస్తీలలో వీధి కుక్కల స్వైర విహారం అధికమైందని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సర్కిల్ అధికారులు స్పందించి వీధికుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## కారు -బైక్ ఢీకొని వ్యక్తి మృతి



**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 16 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి శివారులో గుమ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోయిన్పల్లి మండలం మర్లపేటకు చెందిన తూము వంశీకృష్ణ (తండ్రి పేరు రాజయ్య ), జంగపల్లి విజయ్ (తండ్రి పేరు శంకరయ్య ) అను వ్యక్తులు మర్ల పేట నుంచి చొప్పదండి మండలం లోని కొలిమికుంట లోని బంధువుల ఇంటికి %ు+%23 0832 అను బండి మీద వస్తుండగా గుమ్లాపూర్ చొప్పదండి శివారులో చొప్పదండి నుంచి రామడుగు వెళుతున్న ఏపీ 35 జె2646 అను నంబర్ గల కారు ను దాసరి రమేష్ ( తండ్రి పేరు హనుమయ్య) రామడుగు మండలం గోపాల్ రావ్ పేట కి చెందిన వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా తన కారు ని రాంగ్ రూట్లో నడుపుకుంటూ వచ్చి వంశీ నడుస్తున్న బైకుకి టక్కరు ఇవ్వగా బైక్ మీద వెనకాల కూర్చున్న విజయ్ వేగానికి ఎగిరి కారు మీద పడి కింద పడిపోయినాడు, సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. బైకు డ్రైవ్ చేస్తున్న వంశీకృష్ణ కి దెబ్బలు తగిలినవి. మృతుడు విజయ్ తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాసరి రమేష్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## కావేరి సీడ్ పెట్టండి అది లాభం పొందండి.

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 16(అక్షరం న్యూస్)

. . కావేరి సీడ్ లో అధిక దిగుబడి తీసిన రైతులకు ఘన సన్మానం చేశారు ఓదెల మండలంలోని మడక గ్రామంలో కావేరి సీడ్ వారి ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు మాట్లాడుతూ కావేరి సీడ్ మేల్ ఫిమేల్ పెట్టిన రైతులకు అభినందనలు తెలుపుతూ ముఖ్యంగా మడక గ్రామంలో కావేరి సీడ్ వారి మేల్ ఫిమేల్ పెట్టిన రైతులు అధిక దిగుబడితో మంచి లాభాలు పొందుతున్నారని అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాలలో 1 లక్ష 75వేల ఎకరాలలో కావేరి సీడ్ కు సంబంధించి వరి మేల్ ఫిమేల్, మక్కలు, పత్తి పంటలు రైతులు వేస్తున్నారని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రలో వరి మెయిల్ ఫిమేల్ సుమారు 45 వేల ఎకరాలలో రైతులు సాగు చేసి అధిక లాభం పొందుతున్నారని వారన్నారు అదేవిధంగా మా కావేరి సీడ్ కంపెనీ కంటే ఎక్కువ డబ్బులు ఇస్తానని ఎన్నో కంపెనీలు రైతులకు చెప్తున్నారని వాటిని నమ్మకుండా మంచి పంట వచ్చే కావేరి మేల్ ఫిమేల్ సీడును పెట్టాలని అదేవిధంగా మీకు అందుబాటులో ఉండే ఆర్గనైజర్ ను ఎన్నుకొని మంచి దిగుబడి ఎకరాకు 13 నుండి 15 క్వింటాళ్ల వరి పండించి అధిక లాభం పొందాలని కావేరి సీడ్ వారి మెయిల్ ఫిమేల్ రకాలు పెట్టి రైతులు అధిక దిగుబడి పండించి లాభాలు పొందాలని వారన్నారు ఈ సందర్భంగా కావేరి సీడ్ మేల్ ఫిమేల్ వరి పెట్టి ఒక్క ఎకరానికి సుమారు 16 క్వింటాళ్ల ధాన్యా%శీ% పండించిన రైతు చల్ల మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించి శక్తి స్పార్జింగ్ పంపు అందజేసినారు అలాగే చర్ల శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి రైస్ కుక్కర్ అందజేసినారు ఈ కార్యక్రమంలో కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు డిప్యూటీ జనరల్ మేనేజర్ పి తిరుపతిరావు కంపెనీ ఆర్గనైజర్ గోపు నారాయణరెడ్డి రైతులు నోముల ఇంద్రారెడ్డి, నోముల నరోత్తం రెడ్డి, చల్ల చంద్రం నోముల సాగర్ రెడ్డి పేరవీణ శ్యామ్ రెడ్డి రజనీకాంత్ నేదునూరి శ్రీనివాస్ అనంతరావు జలపతి శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు




# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %ుఉూజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి
# బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16(అక్షరం న్యూస్):**
శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

## ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

ఛత్తీస్‌గఢ్, నవంబర్ 16 : ఛత్తీస్‌గఢ్ కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాద్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు ధృవీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది నక్సలైట్లు మరణించినట్లు తెలుస్తుంది. కానీ ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఎదురు కాల్పుల్లో పలువురు నక్సలైట్‌లు మరణించారని, ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మరణించారు. ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు.

# ఎన్టీపీసీలో కొత్తగా నిర్మించే యూనిట్ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ డిమాండ్

పెద్దపల్లి టౌన్ నవంబర్ 16 అక్షరం న్యూస్

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు భూషణ వేణి కృష్ణ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమేష్ లు మాట్లాడుతూ ఎన్టీపీసీ ప్లాంట్ విస్తరణలో భాగంగా 70% స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అదేవిధంగా భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వయసు పరిమితి దాటినవారికి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఎన్టిపిసి లో కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి రోజుకి 12 గంటలు పని చేపించి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అదే విధంగా కాంట్రాక్ట్ మారినకొద్దీ కార్మికులను మార్చుతూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి లంచాలు తీసుకుని కార్మికులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారన్నారు కాంట్రాక్టు మారినకానీ కార్మికులను పని నుండి తీసివేయకుండ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరుతూ ఈ యొక్క సంఘటనలు కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ కార్మికుల పక్షాన నిలబడవలసిన కొన్ని కార్మిక సంఘాలు కాంట్రాక్టులకు వత్తాసు పలుకుతూ వారి మనుగడ కొనసాగించడం గమనార్హం అని తెలియజేశారు



ఎన్టీపీసీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు మెరుగైన వైద్యం మౌలిక వసతులు కల్పించాలని కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలని స్థానికులకు 70% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎన్టీపీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు లేదంటే స్థానిక నిరుద్యోగ యువకులని భూ నిర్వాసితులని ఏకం చేసి నిరంతర ఆందోళనలో చేపడుతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్ట తేజేశ్వర్ కొట్టే తిరుపతి బండి అశోక్ అనిల్ అభి తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ టౌన్ పరిధిలో పగడ్బందీగా గ్రూప్ -3 పరీక్ష...!

**కేంద్రాల దగ్గర సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144 )**

**ప్రకటన విడుదల చేసిన వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రూప్-3 రాత పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ కుండా ఉండాలని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలపడం జరిగింది.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**

**పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు గోదావరిఖని సబ్ డివిజన్ వ్యాప్తంగా 07 సెంటర్ల లో పరీక్ష రాయనున్న అభ్యర్థులు..**

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధి లిరామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని. లిగోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ గోదావరిఖని అశోక్ నగర్, శ్రీ చైతన్య డిగ్రీ %ం% పీజీ కాలేజ్ గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గర్ల్స్ ) గోదావరిఖని, లిఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోనిలి సెంట్ క్లియర్ స్కూల్ జ్యోతి నగర్ ఎన్టిపిసి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఎన్టిపిసి మొత్తం 07 సెంటర్లలో అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 %దీచీ% సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు.

**అభ్యర్థులకు సూచనలు:**

పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు మరియు మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, పరీక్ష మొదలు సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్




సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి...!

ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్.







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..వారు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ముందుకు పోతుందని తెలిపారు..ఈ నెల 20 నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్నారని వేములవాడ అర్బన్ మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు..ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి పర్యటన ఒక వేదికగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు..చిర్లవంచ గ్రామంలో బెడ బుడగ జంగల వారికి స్మశాన వాటిక కోసం ఎకరం స్థలం కేటాయించినట్లు పేర్కొన్నారు..గతంలో టీపీసీసీ హెూదాలో ముంపు గ్రామాల్లో రేవంత్ రెడ్డి బస చేసారని వారికి ముంపు గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహనా ఉందని తెలిపారు..వారి ఆధ్వర్యంలో ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు..

# నవంబర్ 19న పరేడ్ గ్రౌండ్ నందు దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -16: అక్షరం న్యూస్**

సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు పరుగు పందెం ,షార్ట్ పుట్ , చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శంకర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అంజన్న.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 16**

శంకర్ పార్థివ దేహానికి అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. పురపాలక సంఘ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గూగులోతు శంకర్ గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణపురపు అంజయ్య శనివారం మృతుడి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం చురుకైన పాత్ర పోషించారని వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కుటుంబ సభ్యులు పరామర్శించి, అదిరేపడవద్దని పార్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట పార్టీ నాయకులు బీమా నాయక్, రాజమ్మ, రాంజీ, బాలాజీ, శంకర్, సప్పటి రంజిత్,నల్లపు భాస్కర్, గాంధీ వీరన్న యువ నాయకులు ఆకుల సంతోష్ అప్పల నరేష్, తదితరులు ఉన్నారు.

# గ్రూప్ 4 లో ఉద్యోగం సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పందిళ్ళ లక్ష్మీ శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రీధర్ గ్రూప్ 4 ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాలో 176 ర్యాంకు పొంది ఉద్యోగం సాధించుకున్నందుకు శనివారం శ్రీధర్ ని స్థానిక తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేం కనకయ్య, శ్రీనివాస్ తిరుపతి, సన్నీ తదితరులు పాల్గొన్నారు



# కార్తీక దీపపు శోభను సంతరించుకున్న శివాలయాలు

-భక్తులతో పోటెత్తిన సీతంపేట శివాలయం...



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, నవంబర్ 15(అక్షరం న్యూస్):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. చింతబయ్యారం,సీతం పేట ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పరమ శివుడికి ఇష్టమైన కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం పుట్టల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు గుడ్లు ప్రసాదాలు సమర్పించారు. రాత్రి వేళ శివాలయాలలో భక్తి శ్రద్ధలతో దీపారాధన చేస్తూ వారి కోరికలు తీరాలని భగవంతుని ప్రార్థించారు. వేల సంఖ్యలో కార్తీక దీపాలు వెలగడంతో భక్తులు ఆ దీపపు కాంతులతో పరవశించగా శివాలయ ప్రాంగణమంతా శివనామ స్మరణంతో మార్మోగింది.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సింగరేణి ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలి

**-రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:

సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకి మరియు సింగరేణి ప్రభావిత ప్రాంతానికి చేసిన ప్రజలకి మరియు యువకులకి 70శాతం ఉద్యోగా అవకాశం ఇవ్వాలని రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేసారు . ఇక్కడ పని చేస్తున్న కంపెనీలు స్థానికులకి అవకాశం ఇవ్వకుండా వివిధ ప్రాంతాలకి మరియు వివిధ రాష్ట్రాలకి చెందిన వారిని తీసుకువచ్చి కంపెనీలని నడుపుతున్నారని అన్నారు.మరియు ఇక్కడ సింగరేణిలో స్థానికులకి జరుగుతున్న అన్యాయాలా గురించి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి గౌ,, కిషన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఇప్పటికైనా స్థానికులకి 70 శాతం అవకాశాన్ని కల్పించాలని లేకుంటే పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన క్యాంపుల్లో ధర్నాలు చేపడతమని హెచ్చరించారు.

# ఆస్తి పన్ను చెల్లించక పోతే ఆస్తులు జప్తు వేలం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని బకాయదారుల నుండి వసూళ్లు రాబట్టుటకు రామగుండం నగర పాలక సంస్థ కఠిన చర్యలు తీసుకొనున్నది. ఇప్పటికే పెద్ద మొత్తం లో బకాయ పడిన వారి జాబితా రూపొందించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడంతో ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం రామగుండం మండల తహశీల్దార్ ఫారమ్ 1, 2, 4 నోటీసులు జారీ చేశారు . దీంతో కొందరు స్పందించడంతో రూ 24, 69,529.00 మేర మొండి బకాయలు వసూళ్లయ్యాయి. మరి కొంత మంది మొండి బకాయదారులపై చర్యలు చేపట్టడానికి జాబితా రూపొందించారు . అందులో నవంబర్ 2024 నాటికి ప్రదానంగా పెద్ద మొత్తంలో బకాయపడిన వారి జాబితా :

1. శ్రీ నగర్ కాలనీ ఇ.నెం. 6-1-1/1/2, లోటస్ ఎమ్.బి.ఎ కాలేజ్ రూ. 15,26,561.00
2. మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-115, నారా యణ, సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, గురువరెడ్డి, రూ. 24,81,668.00
3. మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-117 వీరాంజనేయ ఇండస్ట్రీస్, రూ. 18,99,498.00
4. అల్లూరు ఇ.నెం. 11-2-62, ఫణి జూనియర్ కాలేజ్, రూ. 9,26,077.00
5. అల్లూరు ఇ.నెం. 11-3-1/%ూ% ముక్క నర్సింహ మూర్తి, తండ్రి. రాజమల్లు, రూ. 26,26,729.00
6. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం.11-7-518, ఐ. శివ రెడ్డి, రూ. 12,13,854.00
7. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం. 11-7-621, కాసర్ల పాపయ్య, తండ్రి. రామస్వామి, రూ.2,71,730.00

జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు మొండి బకాయదారుల ఆస్తులను జప్తు చేసి వేలం వేయడానికి రామగుండం మండల తహసీల్దార్ కార్యాలయం అధికారులు సన్నద్ధమవుతున్నారు.

# గ్రామాలలో వేగవంతంగా సమగ్ర సర్వే

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ నవంబర్ 16/ అక్షరం న్యూస్ :-**
దమ్మపేట మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో అసరా పేట శాసనసభ్యులు ఇటీవల పర్యటించిన క్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలలో భాగంగా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులకు అందించారు. అనంతరం. అదే గ్రామంలో ఇటీవల మరణించిన మహాదేవ వీరభద్రాచారి, తలారి కేశవులు మాతృమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు (దర్గా)జాతర ఉత్సవాల్లో పీర్లను దర్శించుకున్న డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి



**సంగారెడ్డి / జహీరాబాద్ / మొగుడంపల్లి / నవంబర్ 16 / అక్షరం న్యూస్**
మొగుడంపల్లి మండలం/గుడు పల్లి : ఔరంగనగర్ గ్రామంలో వైభవంగా జరుగుతున్న (హజ్రత్ సిద్ధ పీర్) జాతర ఉత్సవాల్లో పాల్గోని దర్గాను దర్శించుకుని ప్రార్థనల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మొగడంపల్లీ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్,మాజీ యం.పి.టి.సి గోవర్ధన్ రెడ్డి,బి.గోపాల్, హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్,న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్,గౌసోద్దిన్ పటేల్, జుబేర్ అడ్వకేట్, నిజాం మరియు కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో విద్యార్థి మృతి



**సంగారెడ్డి / ఝరాసంగం / నవంబర్ 16 / అక్షరం న్యూస్**
సంగారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండల పరిధిలో ని మాచునూర్ గ్రామానికి చెందిన ధనసిరి బాబు మీనా దంపతుల కుమారుడు భాను ప్రసాద్ (12) 5 తరగతి చదువు తున్నాడు. శుక్రవారం రోజున స్కూల్ కి సెలవు ఉండంతో పొలం దగ్గర వెళ్ళాడు పొలం వద్ద పాము కాటుకు గురై చికిత్స పొందుతూ జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. దింతో ఆ కుటుంబం లో విషాదషయాలు నిండుకున్నాయి.

## రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 16 /అక్షరం న్యూస్**
జహీరాబాద్ బైపాస్ రోడ్ ఆదర్శనగర్ మలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది కారు అదుపుతప్పి కల్వర్లను ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి కీర్వ గాయాలయ్యాయి హైదరాబాద్ కు చెందిన సురేష్ శివకుమార్ నరసింహారావు ఆయన కుమారుడు మనోజ్ మహారాష్ట్రలోని గనుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది నిద్ర మత్తు వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు

## ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 16 /అక్షరం న్యూస్**
ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని ఝరాసంగం గ్రామంలో 12వ వార్డు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు.,ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తదితరులు పాల్గొన్నారు



## జహీరాబాద్ ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ డిప్యూటీ మేనేజర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 16 / అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జహీరాబాద్ డిపో లో డిప్యూటీ రీజనల్ మేనేజర్ శ్రీ జోష్ణ శనివారం నాడు జహీరాబాద్ డిపోను సందర్శించారు. డిపోలో అక్టోబర్ - నెల లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..... అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారాలను మరియు ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలతో సన్మానించారు .తదుపరి గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత డిపోలోని ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సెక్షన్లు అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డిపోలోని డ్రైవర్ లందరికీ ఇంధన పొదుపు ఆవశ్యకతను తెలియజేస్తూ డ్రైవర్ లందరికీ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి డిపో మేనేజర్ శ్రీ జాకీర్ హుస్సేన్ . అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ గ్యారేజ్ ఇంచార్జ్ శ్రీ తిరుమలేష్ . డిపో సూపర్వైజర్ లు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


### ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముల్తానీ.



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 16 / అక్షరం న్యూస్**
మొగుడంపల్లి మండలం ఔరంగనగర్ గ్రామ శివారులో గల హజ్రత్ సయ్యద్ లతీఫ్ శాఖాద్రి దర్గా ఉరుసు ఉత్సవాల్లో శుక్రవారం రాత్రి పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముల్తానీ జియరాట్ చేసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ... జహీరాబాద్ నియోజకవర్గం ప్రాంత ప్రజలు భక్తులు రైతులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వారితో పాటు ఝరాసంగం మండలం మాజీ ఎంపీటీసీల కురం అధ్యక్షుడు శంకర్ పటేల్, నిరంజన్ రెడ్డి, మహమ్మద్, ఇక్బాల్, తయ్యబ్, అలీ, అబ్దుల్లా, మొయిజుద్దీన్, తుల్జరం, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలి**
**-ఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పి లు పర్యవేక్షించాలి**
**-టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు**
**-వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -16 అక్షరం న్యూస్**
జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందనిలి, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కూకట్ పల్లి, బిహెచ్ఇఎల్ ఆర్టీసీ సర్వీసులను పునర్దించాలి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16/ అక్షరం న్యూస్ : భద్రాచలం నుండి కుకట్పల్లి బిహెచ్ఎల్ కి వెళ్లే ఆర్టీసీ సర్వీసులను రద్దు చేయడంతో విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వెంటనే ఆ రెండు సర్వీసులను పునర్దించాలని కోరుతూ సిపిఐఎం భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి నడుస్తున్న సర్వీస్ లను అర్ధాంతంగా ఆవివేయటం సమంజసం కాదని అన్నారు. ఈ చర్యతో భద్రాచలం ఏజెన్సీ నుండి హైదరాబాద్ కి వెళ్లి విద్య నేర్పిస్తున్న విద్యార్థులతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో కూడా ప్రైవేట్ ట్రావెల్ సర్వీసులు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతుంటే ఆర్టీసీ వారు ఉన్న సర్వీస్ ను కూడా రద్దు చేయటం ఏంటని ప్రశ్నించారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం నుండి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలన్న విద్యార్థులు మైత్రివనం వంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లాలన్న ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని అన్నారు. ఆర్టీసీ అధికారులు వీలైనంత త్వరగా సర్వీస్ను పునర్దించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు సర్వీస్ స పునరుద్ధరణ కోసం పునరాలోచిస్తాం డిఎం తిరుపతి. సిపిఎం బృందం అందజేసిన వినతి పత్రంపై చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని డిఎం తిరుపతి సిపిఎం బృందానికి హామీ ఇచ్చారు. ఈ సర్వీస్ల వల్ల వచ్చే లాభనష్టాలపై సుదీర్ఘంగా చర్చించి కచ్చితంగా ఈ ప్రాంత ప్రయాణికులకు లబ్ధి చేకూరే నిర్ణయాన్ని తీసుకుంటామని అన్నారు. ప్రయాణకుల రక్షణతో పాటు వారి సౌకర్యమే ఆర్టీసీ ప్రధాన ఎజెండా అని కచ్చితంగా ప్రయాణికులకు కావలసిన సర్వీస్ లను నడిపించే బాధ్యత మాపై ఉందని ఈ సందర్భంగా మేనేజర్ తిరుపతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట్రామారావు పారిల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## మాలల సింహ గర్జన ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయండి

**పోస్టర్ నీఆవిష్కరించిన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**
పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో డిసెంబర్ 1 వ తేదీన హైదారాబాద్ జింకాన గ్రౌండ్ లో జరగబోవు మాలల సింహ గర్జన ఆత్మ గౌరవ సభ పోస్టర్ నీ ఆవిష్కరించిన భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌల్ రాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 1 వ తేదిన జరగుతున్న మాలల సింహ గర్జన సభ కు మాలలు జిల్లా నుంచి అత్యధికంగా ఉవ్వెత్తున తరలిరావాలని ఏవైతే కొన్ని కులాలు రాజకీయ పార్టీలు మనలను చిన్న చూపు చూస్తున్నాయో వారికి ఖబడ్దార్ మన సత్తా మన మాలల దమ్మేంటో చూపించాలి అని దానికి మాలలంతా కంకణ బద్ధులై కదలాలి అని డిసెంబర్ 1 వ తేదీన హైదారాబాద్ వరదల సమయంలో ఎంత స్తంభించి పోతుందో మాలలు రాష్ట్ర నలుమూలల నుంచి వెళ్ళి స్తంభింప చేయాలని అదేవిధంగా రిజర్వేషన్ నీ వాడుకొని ఈ రాష్ట్రం లో ఎంఎల్ఏ లు గా వున్న మాల ఎంఎల్ఏ లు అందరూ తప్పక పాల్గొని మన జాతి ఐకమత్యం నీ చాటి చెప్పాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ముంపు మండలాల ఇంచార్జ్ దేగల వంశీ,భద్రాచలం పట్టణ అధ్యక్షుడు దేగల శివ, ఎటపాక అధ్యక్షులు పద్మారావు, పుట్టి శ్రీను, మోతుకురి కృష్ణ, మైసా వంశీ ,రాము వెంకటేశ్, చంద్రం, వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు..

## నవంబర్ 27న జరిగే జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**27న భద్రాద్రి పట్టణం గులాబీమయం అవ్వాలి**
**భద్రాద్రి లో బిఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి**
**భద్రాచలం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానే రామకృష్ణ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 16 /అక్షరం న్యూస్ :**
భారత్ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ భద్రాచలం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు.ఈనెల 27వ తేదీన జరిగే భద్రాచలం మండల జనరల్ బాడీ సమావేశం మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..
భద్రాచలం పట్టణం జనరల్ బాడీ సమావేశం సందర్భంగా గులాబీ మయం అవ్వాలని భద్రాద్రి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తి అని మరోసారి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు పక్క రాష్ట్రాల ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని మానే రామకృష్ణ తెలిపారు.. ఈ జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ పార్లమెంట్ సభ్యులు మహబూబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత జిల్లా పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నియోజకవర్గ నాయకులు తాంద్ర వెంకటరమణ చర్ల దుమ్ముగూడెం మండల పార్టీ కన్వీనర్లు దొడ్డి తాతారావు కనితి రాముడు తదితరులు పాల్గొనే ఈ జనరల్ బాడీ సమావేశంలో గులాబీ సైన్యం అంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు బత్తుల నరసింహులు, కోలరాజు , అయినాల రామకృష్ణ, అంబటిక్రర కృష్ణ, ఏడుకొండలు, బాడిస నాగరాజు ,కీసర యువరాజు, కాపుల సూరిబాబు, బద్ది బాబి ,ఆకోజు పృద్వి ,రాసాల శివ, డానియల్ ప్రదీప్, రవి వర్మ, ఇమంది నాగేశ్వరరావు, రాజుదేవర నాగరాజు , మహిళా నాయకులు ప్రియాంక, గౌస్య, ఇమామ్ కాసిం, బాబు ,నాని, ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

### పద్మశాలీల సంక్షేమానికి అందరినీ కలుపుకొని శ్రమిస్తాం

**- రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు మచ్చ సుధాకర్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16 /అక్షరం న్యూస్:**
పద్మశాలీ సంక్షేమమే లక్ష్యంగా అందరినీ కలుపుకొని శ్రమిస్తామని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు మచ్చ సుధాకర్ వివరించారు. ఈ మేరకు అందరూ ఐక్యంగా చొరవతో పని చేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మైలాదేవ్ పల్లి డివిజన్ భావన రుషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో పద్మశాలి రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా వేముల వెంకన్న, కాశి గారి యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, కోట జనార్దన్, చిప్ప లక్ష్మీ, నరసింహమూర్తిలు వ్యవహరించారు. ఈ ఎన్నికలో గతంలో రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా పని చేసిన మచ్చ సుధాకర్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా యువజన విభాగము చేనేత విభాగము, మహిళా విభాగము మీడియా విభాగము, పురోహితుల విభాగము డాక్టర్స్, న్యాయవాదుల విభాగంగా అధ్యక్షులు, ప్రధాన ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సహాయ కార్యదర్శులు ఎంపికయ్యారు. ఎన్నుకోబడిన ప్రతినిధులకు నియామక పత్రాలను అందించి, శాలువాతో సత్కరించారు. ఎంపికైన వారు కింది స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులుగా కొంపల్లి జగదీష్, మీడియా సెల్ అధ్యక్షులుగా పగిడిమర్రి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గద్దె యాదగిరి, అంకం గోపాల్, కోట శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సంకురి నరేందర్, కోశాధికారి శిరందాస్ నరేందర్, సహాయ కార్యదర్శి వర్కల చందు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు మనోహర్, ఏర్వ శివ కుమార్, శిరందాస్ ప్రభాకర్, అంకం జగన్, కోట సాయి కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, కాశి గారి యాదగిరి, సంకూరి జయప్రకాష్, ఉస్కెమూరి విజయ్, ఉస్కెమూరి శ్రీనివాస్, దొంత రాజు, బిర్రు రాధాకృష్ణ, మునగ పాటి వెంకటేష్, బస శ్రీనివాస్, మస్న రవి, రాపోలు సత్తయ్య, యంజల మహేష్ రాజ్, సిద్రాల రాజు, సామల యాదయ్య, కొంకతి ఆంజనేయులు, కోట ఉమా, రంగారెడ్డి జిల్లా స్థాయి పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన...

### జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య
### మండల ఎస్ఎస్సి అధికారి ఎండి. తాజుద్దీన్ .



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని తల్లాడ, తెలగారం, నూతనకల్ గ్రామాల్లోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి డీ. పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ తో కలిసి ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఏఈ ఓ లు ధాన్యం విశ్లేషణ పత్రం ఇచ్చిన వాటికి మాత్రమే వడ్ల బస్తాలు ఇవ్వాలని , అలాగే వడ్ల బస్తాలు కొనుగోలు కేంద్రాలకు సరిపడా ముందే తెచ్చుకొని పెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు సెంటర్ అధికారులకు సూచించారు. ఏఈఓ లు ధాన్యం విశ్లేషణ పత్రంఇచ్చిన 24 గంటలలోపే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్మెంట్ అయిన రైస్ మిల్లులకు పంపాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రం యందు ఉన్న వారి మధ్య ఉన్న రిజిస్టర్ మరియువ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వ హిస్తున్న రిజిస్టర్ పరిశీలించారు. రైతులు దళారులతో ప్రమేయం లేకుండా నేరుగా ధాన్యం ను ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రైతులు తదితరులు ఉన్నారు.

## సొసైటీ ద్వారా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

తల్లాడ: సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. తల్లాడ మండలం పరిధిలోని కలకోడిమ , బస్వాపురం సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారిలను ఆశ్రయించవద్దని, వారికి ధాన్యం విక్రయించి, నష్టపోవద్దని అన్నారు. ధాన్యం కేంద్రానికి తీసుకు వచ్చేప్పుడు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. బస్వాపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , కలకుడిమ సొసైటీ చైర్మన్దిరిశాల నరసింహారావు, కొమ్మినేని అర్జున్ రావు, వడ్డే రవి, షేక్ సైదులు, వెంకట మైబు, బొగ్గుల కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, దాసుగ్రావు, కృష్ణారెడ్డి శీలం, రవి, వ్యవసాయ శాఖ మండల అధికారి ఎండి. తాజుద్దీన్ ,ఏఈఓ త్రివేణి, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న ? లక్ష్మీపురం నాయకులు..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తల్లాడ మండల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబులా సీతారాంరెడ్డి, బండి బాలశౌరి గ్రామానికి చెందిన లబ్ధిదారుల చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజ, లక్ష్మీపురం నాయకులు శీలం కృష్ణారెడ్డి, గుర్రాల రామకృష్ణారెడ్డి, గుర్రాల అప్పిరెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, మడుపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనము విజయవంతం

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల తరపున (టీం) కృతజ్ఞతలు

**..ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం ఓయాసిస్ ఏ సి రిసార్ట్ లో గౌరవ చెన్నూరు. ఎమ్ ఎల్ ఏ వివేక్ వెంకటస్వామి , "తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల" (టీం) రాష్ట్ర అధ్యక్షులు %ఙ% వర్ధన్నపేట ఎమ్ ఎల్ ఏ, కే ఆర్ నాగరాజ్ తదితర రాష్ట్ర జిల్లా నాయకులతో మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం మరియు రాజ్యాంగ పరిరక్షణ, "మాలల" హక్కుల సాధన కోసం డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మంది మాలలతో నిర్వహించే "మాలల సింహగర్జన" సభను జయప్రదం చేసే పోస్టర్ ఆవిష్కరణ మొదలగు

వాటి దృష్ట్యా ముఖ్య అతిధులుగా విచ్చేసి జరిపిన సమావేశానికి తరలివచ్చిన ప్రభుత్వ , ప్రైవేట్ రిటైర్డ్ , కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ తదితర ఉద్యోగులు , అడ్వకేట్స్ , డాక్టర్స్ కు మరియు కార్యక్రమానికి హాజరైన మాల మహానాడు జిల్లా రాష్ట్ర నాయకులకు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల (టీం) తరపున ఉమ్మడిజిల్లాలు బాద్యులు ఇంచార్జి పల్లా రాజశేఖర్ , జంగం లక్ష్మణ్ రావు , ముత్తమాల ప్రసాద్ , గుడిపుడి కృష్ణ , పప్పుల వేణుగోపాల్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఉద్యోగులు , మాల మహానాడు నాయకులు అంతా గ్రామాల్లో మండలల్లో మాలల్ని యువకుల్ని నిరుద్యోగుల్ని చైతన్య పరుస్తూ మాలల హక్కుల పరిరక్షణకు .. లక్షలాది మాలల్ని సిద్ధం చేసి మాల సింహం గర్జనకు తరలి వెళ్లి మాలల సత్తా చాటాలని టీమ్ జిల్లా ఇంచార్జి పల్లా రాజశేఖర్ పేర్కొన్నారు.



# మైక్రో మిషన్లో బియ్యం గింజ పొడవు

**ఆరు మిల్లీ మీటర్లు వెడల్పు రెండు మిల్లీ మీటర్లు నిబంధన ఎత్తివేయాలి....**
**తేమ తాలు శాతం తోపాటు బియ్యం గింజ**
**కోలతలు నిబంధనలు ధాన్యం రైతులకు శాపం ..**
**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన..**
**ప్రభుత్వం ప్రకటించిన 32 రకాల ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా**
**సన్న ధాన్యం గా గుర్తించి బోనస్ చెల్లించాలి...**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ ...**

**ఖమ్మం/ వైరా నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

వైరా:- ధాన్యం కొనుగోలు కోసం బియ్యం గింజ కొలతలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మైక్రో మిషన్ పద్దతి ఎత్తివేయాలి. మైక్రో మిషన్ లో బియ్యం గింజ పొడవు 6 మిల్లీ మీటర్లు వెడల్పు రెండు మిల్లీ మీటర్లు లోపు మాత్రమే ఉంటే సన్న ధాన్యం క్రింద కొనుగోలు చేయుటకు ప్రభుత్వం విధించిన నిబంధన భవిష్యత్తులో వరి పంట పండించే రైతు కు శాపం గా మారుతుంది వెంటనే మైక్రో మిషన్ కొలతల పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 32 రకాల ధాన్యాన్ని సన్న ధాన్యం గా గుర్తించి ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ చెల్లించాలి అని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు తేమ తాలు శాతం వల ఇబ్బందులు పడుతున్నారు అని మరోవైపు వాతావరణ మార్పులు రైతుల గుండెల్లో రైళ్లు పరుగు పెట్టించే పరిస్థితి ఏర్పడింది అని అన్నారు ఇది చాలదు అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం రాశుల్లో నుంచి కొన్ని గింజలు వేరి బియ్యం చేసి మైక్రో మిషన్లో బియ్యం గింజ కొలతలు వేసి అప్పుడు మాత్రమే సన్న ధాన్యం కింద కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు, ప్రభుత్వమే సన్న రకాలు గుర్తించిన తర్వాత కొలతలతో పని ఏమిటని రాంబాబు ప్రశ్నించారు, సారవంతమైన భూముల్లో సన్న రకాల ధాన్యం కూడా ఎక్కువ బలం గా ఉండే అవకాశం ఉంటుంది అన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్న రకాలు దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులకు ఇబ్బందులకు గురి చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు నాయకులు పైడిపల్లి సాంబశివరావు, తోట నాగేశ్వరరావు, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, రైతులు మేదరమెట్ల పూర్ణయ్య, శ్రీనివాసరావు, నాగరాజు, నాగేశ్వరరావు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 13,478 మంది అభ్యర్థులు....**
**?మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**
**విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ దిశానిర్దేశం**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.16/ అక్షరం న్యూస్**

గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 17 మరియు 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజి.పీఎస్.సి) ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-3 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయడం జరిగిందని, పరీక్ష రాసేందుకు 13,478 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెంలోని 26 పరీక్ష కేంద్రాలు, పాల్వంచలోని 13 పరీక్షా కేంద్రాలు మొత్తం 39 కేంద్రాల వద్ద సుమారుగా 350 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది.మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారని, పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు, మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలని సూచించారు. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుందని, అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదని , అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. మంటను ప్రేరేపించే వస్తువులను గాని, ఇంకు బాటిల్స్ మరియు అనుమతి లేని యే ఇతర వస్తువులను తమ వెంట తీసుకురాకూడదని, మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు, ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు మరియు సిబ్బందికి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ లు సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.




# శ్రీ సీతారామచంద్ర స్వామి, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కడియం

**బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 16:**

జిల్లాలోనిలింగాల గణపురం మండలంజీడికల్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 19 స్వామివారి ఎదుర్కోలు, 20వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం 21 వ తేదీన రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ను పురస్కరించుకొని గుట్టపై ఉన్న గుండంను, కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను, భక్తుల కోసం నిర్మించిన చలువ పందిళ్లను, పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంప్రూమెంట్ ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నదని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆలయ తాత్కాలిక పనులతో పాటు శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేరడం జరిగిందన్నారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఉచిత భోజనం వసతి కల్పిస్తామన్నారు, ప్రస్తుతం 50 లక్షలతో విద్యుత్తు, త్రాగునీరు, రహదారుల సౌకర్యాలు చేపడుతున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సత్రాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని, ఉచిత భోజన వసతికి కృషి చేస్తానన్నారు. ఆలయ పరిసరాలను తీర్చిదిద్దుతానని, అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తానన్నారు.



జనగామ నుండి జీడికల్ వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని వెల్లడించారు. స్వామి వారి కల్యాణ మండపం వద్ద శాశ్వత మెట్లను నిర్మిస్తామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ప్రాథమిక చికిత్స, విద్యుత్ దీపాల ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే భక్తులకు భద్రత కల్పించడంతోపాటు ఆలయానికి కిలోమీటర్ మేర మద్యం అమ్మకాలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసీపీ బీమ్ శర్మ, ఇన్చార్జి తాసిల్దార్ ఆండాలు, డిపిఓ స్వరూప, ఎస్ ఈ ఎలక్ట్రిసిటీ వేణు మాధవ్, పంచాయతీరాజ్ డిఇ రవీందర్, దేవాలయ ఈవో వంశీతదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా జరిగిన స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు





**హాజరైన ఎంపీ ఎమ్మెల్యేలు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రామగుండం ఎన్టిపిసి 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి టౌన్ షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మినిమం వేజ్ బోర్డు మెంబర్ జనక్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అర్కర వేణుగోపాలరావు, ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ హాజరయ్యారు. వీళ్ళందరికీ రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం స్టేడియం లో జరిగిన 150 డ్రోన్ షో అందరిని అలరించింది. ఈ సందర్భంగా గడ్డం వంశీ మాట్లాడుతూ దేశానికి ఎన్టిపిసి 26% విద్యుత్తును అందిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నదని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ ఎన్టిపిసి 50 సంవత్సరాల విదయ యాత్రను అభినందించారు త్వరలో రాబోయే తెలంగాణ యూనిట్లలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎన్టిపిసికి అభినందనలు తెలిపారు. అనంతరం కనుల పండుగగా కల్చరల్ మీట్ జరిగింది. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన కళాకారులు తమ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్ అధికారుల సంఘం నేతలు మహేందర్ నవనీత్ దీప్తి మహిళా సమితి సభ్యులు బిజెపి నేత కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## నేడు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా

### బహిరంగ విచారణ......

**జిల్లా బి.సి. అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 16( అక్షరంన్యూస్)**

నవంబర్ 17న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషాపై బిసి కమీషన్ డెడికేషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు, సెక్రటరీ బి. సైదులుల ఆధ్వర్యంలో బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11-30 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత, నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబంధిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు కమీషన్ ముందు హాజరై తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నవంబర్ 23న సర్దార్ పటేల్ స్టేడియం నందు దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహణ.....

**జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నవంబర్ 23న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధులకు పరుగు పందెం, షాట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బధిరులకు పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు గల వారికి జూనియర్ కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల వారికి సీనియర్ క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు నవంబర్ 23న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంకు సదరం సర్టిఫికేట్ తో సహా చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్టిపిసిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు డ్రోన్ షో






**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్ టి పి సి రామగుండం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు కలర్ ఫుల్ గా జరిగాయి. స్టేడియంలో 150 డ్రోన్లతో ఎన్ టి పి సి గురించి వివరిస్తూ వెలుగులు విరజిన్నాయి. 76474 మెగావాట్ల విద్యుత్ శక్తి సామర్థ్యం కలిగిన ఎన్టిపిసి గురించి 50 సంవత్సరాల ప్రగతి 47 సంవత్సరాల రామగుండం చరిత్ర గురించి డ్రోన్ షో ద్వారా వివరించారు అనంతరం ఇండియన్ హైడల్స్ మహాలక్ష్మి అయ్యర్ వైభవ్ గుప్త ఐశ్వర్య పండిట్ తమ పాటలతో అలరించారు.

# సజావుగా గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు.....

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ -87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు..**

**నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ...**

**గ్రూప్ -3 పరీక్షలకు చేసిన ఏర్పాట్లకై పరీక్షా కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించిన అదనపు కలెక్టర్.**

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 16( అక్షరంన్యూస్)**





జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలను సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ నేడు, రేపు (నవంబర్ 17, 18న) నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. చింతకాని మండలం రామకృష్ణాపురంలోని సెంట్ థెరిస్సా పాఠశాల, ఖమ్మం విన్ ఫీల్డ్ పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పెద్దతండా లోని ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూలి, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బంది ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని పక్కగా పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థి కి కేటాయించిన గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు స్టీఫెన్, పుల్లారావు, కిరణ్, గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో జ్వాల తోరణం జ్యోతిర్లింగార్చన...

### అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం లక్ష వత్తులతో దీపాలు...

**ఖమ్మం/వైరా నవంబర్ 16 (అక్షరంన్యూస్)**





వైరాలోని శిరిడి సాయి మందిరం ప్రసిద్ధిగాంచిన పూర్వ శివాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో జ్వాలాతోరణం జ్యోతిర్లింగార్చన శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు క్షేత్రంలో 108 మంది మహిళలతో లక్ష వత్తులతో దీపోత్సవం నిర్వహించారు .కార్తీక పౌర్ణమి రోజు రాత్రి ఆలయాల్లో రెండు కర్రల నాటి వాటిపై అడ్డుగా మరో కర్ర పెట్టి దానిపై ఎండు గడ్డిని తోరణాల చేశారు . ఈ గడ్డి పై నెయ్యి పోసి మంట వెలిగించారు ఆ జ్వాల కింద నుంచి పల్లకిలో శివయ్యను మూడుసార్లు ఊరేగించారు ఆ తర్వాత జ్వాల కింద నుంచి దాటేందుకు భక్తులు పోటీ పడ్డారు జ్వాలాతోరణ విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణం కింద నడిచినప్పుడు పరమేశ్వర ఇప్పటివరకు చేసిన పాపాలు ఈ మంటలు దహనమై పోవాలి అని ఇకపై ఎలాంటి తప్పులు చేయకుండా అనుగ్రహించు అని మనస్ఫూర్తిగా నమస్కరించుకొని జ్వాలాతోరణం బస్మాని బొట్టుగా పెట్టుకుంటే భూతపేత పిశాచులు బాధలు తొలగిపోతాయని తెలిపారు అమృతం కోసం క్షీరసముద్రాన్ని మధించినప్పుడు ముందుగా హాలాహలం బయటకు వచ్చిందని సమస్త సృష్టి నాశనం చేసే విషం నుంచి కాపాడమని దేవతలంతా పరమేశ్వరుని ప్రార్థించారని అప్పుడు పార్వతీ దేవి అనుమతితో శివుడు విషం సేవించాడని ఆ సమయంలో తన భర్తకు ఎలాంటి మృత్యువు దరిచేరకూడదని భావించి జ్వాలాతోరణాన్ని నమస్కరించిందని అందుకే జ్వాలాతోరణం దాటిన చూసిన పుణ్యమని జాలాతోరణం పూర్తిగా కాలిన తర్వాత గడ్డిని తీసుకువచ్చి ఇంట్లో ధాన్య గారాల్లో పెడతారని ఈ గడ్డి ఉన్నచోట భూతపిశాచాలు అడుగు పెట్టలేవని ఈ గడ్డిని చోట సుఖశాంతు లభిస్తాయని తెలిపారు అనంతరం సాయి మందిరంలో జ్యోతిర్లింగార్చన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రంగా సత్యనారాయణ స్వామి వాసవి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ స్వామి సాయి స్వామి మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపరెడ్డి గోపాల కృష్ణారెడ్డి పిల్లలమర్రి శ్రీకాంత్ వెంకటేశ్వరరావు ఏడు నూతల బుచ్చి రామారావు అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ పెనుగొండ రామారావు రంగా జనార్దన్ రావు తదితరులు జ్వాలాతోరణం జ్యోతిర్లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిన్నెరసానిలో పర్యాటకులను ఆకర్షించేలా "పుట్టి"

**పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి**

**పుట్టి లో ప్రయాణించి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.16/ అక్షరం న్యూస్ :**



జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ ను శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసాని ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- జూలై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు
- 26 మంది చిన్నారులకు చికిత్స పూర్తి



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ –16 అక్షరం న్యూస్

జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరఫున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్ నీ అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- భవిష్యత్తులో మరిన్ని విజ్ఞాన సందర్శనల నిర్వహణకు ప్రణాళిక
- విజ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ –16 అక్షరం న్యూస్:

విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి టీ– హబ్, టీ వర్క్స లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 20న మహారాష్ట్ర ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు..అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ –16 అక్షరం న్యూస్

నవంబర్ 20న మహారాష్ట్ర ఓటర్లుగా నమోదైన వారికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు నవంబర్ 20న పోలింగ్ జరుగుతున్నాయని, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటరుగా నమోదయి ఉండి తెలంగాణ రాష్ట్ర పరిధిలోన పరిశ్రమలు దుకాణాలలో పనిచేయుచున్న సిబ్బంది కార్మికులు ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, మహారాష్ట్రలో ఓటు కలిగిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## రామవరం చమన్లో పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలి

- సింగరేణి జిఎంకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించిన గుర్తింపు సంఘం నేతలు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /నవంబర్.16/ అక్షరం న్యూస్ : సింగరేణి ఆస్పత్రి, కార్మికవాదాలకు సంబంధించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధి బృందం శనివారం ఏరియా జనరల్ మేనేజర్ శేలం రాజుకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు, కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మెమొరాండం రూపంలో జిఎంకు అందించామని తెలిపారు. ప్రధానంగా రుద్రంపూర్ సింగరేణి ఆస్పత్రిలో వారానికి కనీసం మూడు రోజులు మహిళా నర్సుకు విధులు కేటాయించాలని, రెండో షిఫ్ట, మూడు షిఫ్టులో వార్డుబాయిని నియమించి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరామన్నారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండులో, అదేవిధంగా రామవరం సాధన గ్రౌండులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతోపాటు రామవరం కమ్యూనిటీ హాల్లో ఏసీ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. రామవరం చమన్లో పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ కోరామని, తమ విజ్ఞప్తులపై జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో యూనియన్ నాయకులు జె గట్టయ్య, హుమాయూన్, మల్లయ్య, సౌజన్య, కమల్ వున్నారు.

# ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

- పార్టీ విస్తరణకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి, సభ్యత్వం చేర్పింపు సకాలంలో పూర్తి చేయాలి
- గట్టుమల్ల, మైలారం గ్రామాల నుంచి 50 కుటుంబాలు సిపిఐలో చేరిక
- గ్రామగ్రామాన వందేళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని




భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ నవంబర్.16/ అక్షరం న్యూస్: గ్రామాల అభివృద్ధికి హామీకి కట్టుబడి పనిచేస్తున్నానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని, సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా శ్రమిస్తున్నానని, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. కల్తీ అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జోగా రాంబాబు,కారం జనార్దన్, దేవరగట్ల రాంబాబు, దేరంగుల సత్యం, చక్రపాణి, శ్రీరాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లింగయ్య, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## కోర్టు ప్రాంగణంలో జనరేటర్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.16/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో నూతన జనరేటర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ. చుచరిత, బార్ అధ్యక్షుడు లక్కినేని, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, పోసాని రాధా కిష్ణ మూర్తి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది ఎఐ మోహన్ దాస్, జె. కిరణ్,ఎన్ మల్లికార్జున్, రామిశెట్టి రమేష్, ఎస్.రామకృష్ణ, ప్రమీల, మీనా కుమారి, యదా రమణ, లగడపాటి సురేష్, మరియు న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఫిర్యాదుపై డిసిహెచ్ఎస్ రవి బాబు పై విచారణ





భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.16/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం డిసిహెచ్ఎస్ రవిబాబుపై హైదరాబాద్ లోని వైద్య విధాన పరిషత్ కమీషనర్ ను తను చేసిన ఫిర్యాదుపై శనివారం విచారణ జరిగినట్టు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ తెలిపారు. నోటిఫికేషన్ లేకుండా చేసిన అక్రమ నియామకాలు, నియామకాల్లో రూల్ ఆఫ్ రోస్టర్ విధానం పాటించకపోవడం, బదిలీలు, డిప్యూటేషన్లు,తన సమీప బంధువును అక్రమ పద్ధతిలో నియమించడం, టెండర్ ప్రక్రియ లేకుండా నిర్వహించిన పనులు మరియు సామాగ్రి కొనుగోలు తదితర అంశాలపై తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ కు ఆగస్టు 8వ తేదీన లిఖితపూర్వకంగా పిర్యాదు చేయగా కమీషనర్ ఆదేశాలపై విచారణ అధికారిగా సూపరింటెండెంట్ డి.హెచ్.క్యూ.హెచ్.ఎస్ ఖమ్మం.కె.రాజశేఖర్ గౌడ్ మరియు వారికి ఎం.సత్యనారాయణ, ఎల్.సునీల్ కుమార్, సి.ఏచ్.రత్నాకర్ రావు సహాయ సిబ్బంది గల అధికారులతో భద్రాద్రి జిల్లా డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్ హాస్పటల్ కార్యాలయం నందు విచారణకు హాజరయ్యి విచారణ అధికారికి తన వద్ద గల సమాచారం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధముగా గూగులోత్ రావిబాబుపై గతంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, మాలోత్ అశోక్ కుమార్ పాల్గొనట్లు తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 16(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గంగారం ఎంపీడీవో బి అప్పారావు తనిఖీ చేశారు ఈసందర్భంగా ఎన్యుమరేటర్ల కు పలు సూచనలు చేశారు కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్న తరుణం లో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరించాలని అన్నారు ఎన్యుమరేటర్ యం వీరస్వామి పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## కెటీపీఎస్ యాష్ టెండర్ అర్హత కలిగిన గిరిజన కాంట్రాక్టర్లకే ఇవ్వాలి

**రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.16/ అక్షరం న్యూస్‌బీ పాల్వంచ కెటీపీఎస్ యాష్ టెండర్ అర్హత కలిగిన గిరిజన కాంట్రాక్టర్ల రిలే నిరాహార దీక్షకు పాల్వంచ సేవాలాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన సంఘీభావం తెలపడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ కెటీపీఎస్ యాజమాన్యం ఏజెన్సీ చట్టాలను తుంగల తొక్కి నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటుందని , ఐటీడీఏ పీవో మరియు కెటీపీఎస్ యాజమాన్యం సెలక్ట్ చేసిన లిస్టు ప్రకారం అర్హత కలిగిన ఎస్టి గిరిజన కాంట్రాక్టర్లఅందరికీ ఫ్లైయాష్, బాటం యాష్, పాండ్ యాష్, తక్షణమే సెల్ ఆర్డర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా టెండర్ దారులకు న్యాయం చేయాలని అన్నారు. హైకోర్టు ఆదేశానుసారం టీజీ జెన్కో వారు ముగ్గురు పిటిషనర్లతో పాటు స్థానిక గ్రామాల ఎస్టి ఏజెన్సీలకు నామినల్ రేటు ప్రకారం సెల్ ఆర్డర్ ఇచ్చుటకు ఆదేశించినా.... స్థానిక గిరిజన టెండర్ దారులకు టెండర్ ఆర్డర్ కాపీ ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు. ఐటిడిఏ పిఓ కెటీపీఎస్ టెండర్ యాష్ పై దృష్టి సారించి స్థానిక గిరిజన టెండర్ దారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సేవాలాల్ సేన మరియు టెండర్ దారులతో కలిసి ఐటీడీఏ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సేవా లాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతి నిధి బానోతు నాగరాజు నాయక్ ,పాల్వంచ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలి

- రేండ్ల కుమారస్వామి ,
- గ్రూప్-4 ఉద్యోగం సాధించిన విద్యార్థికి సన్మానం 5 వేల ఆర్థిక సహాయం అందుచేత



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు ఎదిగి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శనివారం రామగిరి మండలంకల్వచర్ల గ్రామనికి చెందిన పందిళ్ళ శ్రీధర్ కు గ్రూప్–4 ఉద్యోగం లభించింది. నాయి బ్రాహ్మణ కులానికి చెందిన పందిల్ల.శ్రీనివాస్– లక్ష్మి లు కుమారుడు శ్రీధర్.శ్రీనివాస్ గత 30 సంవత్సరాలుగా క్షవర శాల నడిపించుకుంటున్నాడు. ఈ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న, అలనాటి పరిస్థితుల నుంచి పట్టుదలతో చదివి పందిల్ల శ్రీధర్ ఇటీవల గ్రూప్–4 పరీక్షలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు రేండ్ల శారద– కుమారస్వామి లు వారి స్వగృహంకు వెళ్ళి, శ్రీధర్ ను శాలువాతో సన్మానించి,రూ. 5000/– ఆర్థిక సాయం అందించారు. అనంతరం రేండ్ల శారద–కుమారస్వామి మాట్లాడుతూ శ్రీధర్ చిన్నప్పటి నుంచె ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొని, ఆర్థికంగా కూడా ఎన్నో కష్టాలు అనుభవించుకుంటూ కూడా కష్టపడి చదివి ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మామూలు విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, తోట గోపాల్, సైడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయి

- ప్రజల సంక్షేమానికి కాదు మోడీ సంక్షేమానికే జమిలి ఎన్నికలు.
- తెలంగాణ ప్రజల అకాంక్షను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి.
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి.



నాగర్ కర్నూల్ /తెల్కపల్లి /నవంబర్ 16(అక్షరం న్యూస్

దేశంలో మహరాష్ట్ర. జార?ండ్ ఎన్నికల అనంతరం జమిలి ఎన్నికల ఎజెండా ముందుకు తెవడానికి ప్రధాని నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం ఆలోచిస్తుందని. 29 రాష్ట్రాలున్న భారత దేశం లో ఒకేసారి కేంద్రానికి రాష్ట్రాలకు ఎన్నికలు జరుడం సరికాదని జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడవెంకట్ రెడి పెర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో ఎస్టీయు రాష్ట్ర అద్యక్షులు ఎం. పర్వత్ రెడ్డి మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు జమిలి ఎన్నికలు సాద్యంకాదని దేశంలో తమపెత్తనం చెయ్యడానికి ప్రయత్నమే జమిలి ఎన్నికల ఆలోచన జమిలి ఎన్నికలు వస్తే పాసిస్టు పోకడలకు దారి తీస్తాయని ఆయన ఆరోపించారు జమిలి ఎన్నికల విదానంతో ప్రజల ఆకాంక్షలను ప్రజల సంక్షేమాని కాకుండ మోడి సంక్షేమానికే జమిలి ఎన్నికల ఎజెండా ముందుకు తెస్తున్నారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రప్రజల ఆంకాంక్షలను నెరవేర్చాల్సిన అవసరం కాంగ్రేస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉందని అన్నారు రాష్ట్రంలో అర్హులందరికి పార్టీలకు రాజకీయాలకు అథితంగా రేషన్ కార్డులు. ఇండ్లు ఇవ్వలని గత ప్రభుత్వం రాష్ట్రంలో ఏఒక్కరి కి ఇల్లు ఇవ్వలేదని అదేవిధంగా రైతు రుణమాఫి రేషన్ కార్డు ఆదారు కార్డు సంబందం లేకుండా రైతులందరికి రెండు లక్షల రుణమాఫి చెయ్యాలని .రైతుభరోసా పథకాన్ని తక్షణం అమలు చెయ్యాలని ఆయన డిమాడ్ చేశారు ప్రజలకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ చూస్తు ఊరుకోదని పోరాటకార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్ నర్సింహ ఎస్టీయు రాష్ట్ర అద్యక్ష కార్యదర్శులు ఎం పర్వత్ రెడ్డి సదానంద్ గౌడ్. మాజీ రాష్ట్ర కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ. వార్ల వెంకటయ్య జిల్లా సమితి సభ్యులు శంకర్ గౌడ్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారేడు శివ శంకర్ ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షుడు దేశమోని అంజనేయులు మండల పార్టీ కార్యదర్శి వేనేపల్లి రవీందర్.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేకూరిన ప్రయోజనం శూన్యం

**ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 16: పదకొండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు ప్రజలకు చేకూరిన ప్రయోజనం శూన్యమని, ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ మండల ఇంచార్జ్ వై.కుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన సగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ టికెట్పై ఎమ్మెల్యేగా గెలిచి అధికార దాహంతో కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి దమ్ము, ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం అభివృద్ధికోసం మాత్రమే కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడాని, ఆయన అనుచరులతో చెప్పించడానికి ప్రయత్నిస్తున్న కడియకు అనతికాలంలోనే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన, మాజీ ఎమ్మెల్యే రాజయ్య ను విమర్శిస్తే సహించేది లేదన్నారు, దేవాదుల సృష్టికర్త కడియం అని ఆయన భజనపరులు చెప్పుకోవడం సిగ్గుచేటని, దేవాదులకు శ్రీకారం చుట్టిన ఘనత వైఎస్ఆర్తో పాటు పొన్నాల లక్ష్మయ్యకే దక్కుత ఉందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలు ఆచరణలో మాత్రం ఆమడ దూరంలోనే నిలిచిపోయాయ సిని, రైతులు, సామాన్య ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై అసంతృప్తిగా ఉన్నారని, మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సమావేశంలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కుమార్, నూనె ముంతల యాకస్వామి, బండి కుమార్, ముక్క పరుశరాములు, తిప్పారపు బాబురావు, నూనవత్ కుమార్, మహ్మద్ గౌస్, జీడికంటి నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి జిల్లాలో విచ్చలవిడిగా “మయోనైజ్” వినియోగం

- **తనిఖీలు నిర్వహించని... ఫుడ్ సేఫ్టీ అధికారులు**
- **మయోనైజ్‌లో హానికర బాక్టీరియా వృద్ధి...అరిగ్యానికి హానికరం**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/నవంబర్.16/ అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల కాలంలో వెలసిన బిర్యాని, మంది, శావర్మ, బెకరిలలో లభించే బర్గర్లలో, పలు సూపర్ మార్కెట్లలో అమ్ముతున్నా, విచ్చలవిడిగా నిషేధిత మయోనైజ్ ను వినియోగిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చెదడంలేదని పలువురు వాపోతున్నారు. మయోనైజ్ ఎక్కువగా బిర్యానీ, మంది,కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్, ఇతర ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకొని తినే ఆహార పదార్థం... మయోనైజ్‌ను పచ్చిగా అంటే గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, ఎక్కువ మోతాదులో నూనె, ఉప్పుతో తయారు చేస్తారు. ఉడికించని పదార్థం కాబట్టి మయోనైజ్‌లో హానికర బాక్టీరియా వృద్ధి చెందుతుందని పలువురు వైద్యులు వైద్య ఆరోగ్య శాఖ కు వినతులు ఇవ్వడంతో వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్రంలో మయోనైజ్ ను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో మయోనైజ్ ను పూర్తిగా నిషేధించేందుకు సేఫ్టీ విభాగాన్ని కూడా రంగంలోకి దింపారు. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందుకు విరుద్ధంగా వ్యవహారం జరుతోందని, ఇక్కడ నిషేధిత మయోనైజ్ ను వినియోగించే బిర్యానీ, కబాబ్ సెంటర్లు ,పిజ్జా డెలివరీ, బర్గర్లు ,శాండ్‌విచ్ అమ్మే బెకరీలు, మంది, షావర్మ అమ్మే హెూటల్లలో ఇప్పటి వరకు తనిఖీలు నిర్వహించకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారుల పాత్ర పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మయోనైజ్ ను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లలో డ్రగ్ అథారిటీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆఫీసులు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకునేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, ఫుడ్, డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదులు ఎవరికి, ఎక్కడ చేయాలో ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించినా జిల్లాలో ఇప్పటి వరకు చర్యలు శూన్యం. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే దానికంటే ముందు ప్రజలు ఇటువంటి హానికరమైన మయోనైజ్ ను తినకుండా తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పలువురు వైద్యులు కోరుతున్నారు.

## వేములవాడలో పెస్టిసైడ్ దుకాణ షాప్ యజమానులతో సమావేశం...!

**వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పరిధిలోని పెస్టిసైడ్స్ సంబంధించిన దుకాణాల యజమానులతో శనివారం రోజున పోలీస్ స్టేషన్ ఆవరణలో మీటింగ్ నిర్వహించారు. వారితో అనధికారికంగా ఎవరికి కూడా ఎలాంటి ధృవీకరణ కార్డులు లేకుండా ఎలాంటి పెస్టిసైడ్స్, హెర్బిసైడ్స్ మరియు ఎలాంటి హానికరమైనటువంటివైన అమ్మకూడదని వారికి తెలపడం జరిగింది. ఇలాగ ఎవరైనా చేస్తే వారిపైన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు.

## అరులైన పేదవారికి భూములు పంచాలి

**ఇంద్రమ్మ ఇల్లు నిర్మించాలి... పురపాలక సంఘ సిపిఐ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి.**



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 16.

అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వ భూములు పంచి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని పురపాలక సంఘ ఫ్లో లీడర్ బి అజయ్ సారథి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ భూ పోరాట కేంద్రాలను శనివారం సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి సందర్శించాడు. అనంతరం భూ పోరాట పేదలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ పోరాటం చేసుకుంటున్నా నిరుపేదలందరికీ భూమి పంచి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో వేలాదిమంది నిరుపేదలు సొంత ఇల్లు లేక వేలాది రూపాయలు కిరాయిలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న నాడు బీఆర్ఎస్ పాలనలో నేతలు అక్రమంగా కబ్జా చేసిన వేలాది ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ప్రజలను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఐదు లక్షల రుణం అందించి ఇల్లు కట్టి ఇవ్వాలని ఆయన కోరారు.బీదలు ఎన్నో ఏళ్లుగా నిర్మించుకున్న ఉంటున్న వారికి ఇంటి నెంబర్లు కరెంటు మీటర్లు ఇవ్వాలని కోరారు. గత 30 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న కాలనీలో ఇల్లు నిర్మించు కుంటే కొంతమంది అధికారులు వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు, అలా చేయకుండా ప్రజాపాలనలో ప్రజలందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పేదలందరికీ భూమి దక్కేంతవరకు సిపిఐ పోరాటం ఆగదని అన్నారు. ఈ ప్రాంతంలో వేలాదిమంది ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ లకు భూములు పంచిన చరిత్ర సిపిఐదే అన్నారు. సందర్శించిన వారిలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, వంకాయలపాటి చిరంజీవి, రాగం మల్లయ్య, దొరికిన రమేష్, కోన సత్యం, చిలువేరు వికాస్, విజయ్, శ్రీనివాస్, డప్పు శీను, బాలాజీ, భూ పోరాట ప్రజలు, తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిల,తైలా అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ నవంబర్ 16(అక్షరం న్యూస్ )

బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో కార్తీక మాసం పాడ్యమి తిథి శనివారం శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనివారం నాడు వివిధ జిల్లాలు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు. కార్తీకమాసములో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీసభ్యులు,వీరశేకర్, ప్రభాకర్,పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు...!

**అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ తరపున 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వారం రోజుల క్రితం అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమల పాదయాత్రకు వెళ్తుండగా వంగపల్లి హరీష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మారం కుమార్, డిస్టిక్ కో ఆర్డినేటర్ తీగల వెంకటేశ్వరరావు, కోశాధికారి వరాల వెంకట కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నిజాం నరేందర్ వంగపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

## రహదారులపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు....

**ఎస్సై ఇ.రాజ్ కుమార్....**



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, నవంబర్ 16(అక్షరంన్యూస్ ): ఏడూల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్సై ఇ .రాజ్ కుమార్ శనివారం మండలం లోని కొన్ని గ్రామాలలో పర్యటించారు.పినపాక గ్రామంలోని రైతులతో మాట్లాడారు. రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబెట్టడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుందని రాత్రి పగలు ప్రయాణాలు జరుగుతూ వుంటాయి కుప్పలుగా రోడ్లకు ఇరువైపులా ధాన్యం ఉండడంవల్ల ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంటుందని, దీనివల్ల ప్రమాదాలు జరిగి మరణించే అవకాశం ఉన్నందున రైతులు ఎవరూ కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకూడదని అన్నారు. ధాన్యాన్ని తమ పొలాలలో ఆరబెట్టుకోవాలి అని లేదా ధాన్యం కేంద్రాల వద్దకు తరలించాలని సూచించారు.రోడ్లపై ధాన్యాన్ని ఉంచిన రైతులు త్వరగా ఖాళీ చేయాలని హెచ్చరించారు. రైతులు అందరూ సహకరించాలని అన్నారు.అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# చిత్రోదయం



## యానిమల్‌ను బీట్.. చేయనున్న పుష్ప-2

మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.



## ధనుష్‌పై నయన విమర్శలు



లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.



## మలయాళ దర్శకుడికి ఓకే చెప్పిన నాని

ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజిత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



## ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?


కావ్యా థాపర్



టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

# క్రీడోదయం

## మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్



యూట్యూబర్ బాక్సర్‌గా మారిన 27 ఏళ్ల జేక్ పాల్ ప్రముఖ బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌ను ఓడించాడు. డల్లాస్ కౌబాయ్స్ హోమ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరిగింది. 27 ఏళ్ల జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో టైసన్‌ను ఓడించాడు ఏకగ్రీవ నిర్ణయంతో జేక్ పాల్ గెలిచాడు. మ్యాచ్ ఆశించిన స్థాయిలో ఉత్కంఠగా సాగలేదు. మ్యాచ్‌కు ముందు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కానీ, మ్యాచ్ తర్వాత ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకోవడం కనిపించింది. ఆఖరి గంట మోగడానికి ముందు, పాల్ కూడా టైసన్‌కు వంగి గౌరవం ఇచ్చాడు. న్యాయనిర్ణేతలు 80-72, 79-73, 79-73 తేడాతో జేక్ పాల్‌ను విజేతగా ప్రకటించారు. టైసన్ ప్రారంభంలో దూకుడు వైఖరిని అవలంభించాడు. కొన్ని మంచి పంచ్‌లు చేశాడు, కానీ మిగిలిన సమయంలో టైసన్ పెద్దగా దాడి చేయలేకపోయాడు. 58 ఏళ్ల టైసన్ తన 20 ఏళ్ల కెరీర్‌లో మొదటి సారి ప్రొఫెషనల్ ఫైట్‌లో పెద్దగా ఏమీ ప్రభావం చూపలేకపోయాడు. ఆరంభం తర్వాత పాల్ మరింత దూకుడుగా కనిపించాడు, కానీ అతని పంచ్‌లు అంత ప్రభావవంతంగా లేవని నిరూపించాడు. ఇద్దరి మధ్య వయసు తేడా స్పష్టంగా కనిపించింది.బౌట్ అనంతరం మైక్ టైసన్, జేక్ పాల్ మామూలుగానే అభివాదం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2005లో కెవిన్ చేతిలో ఓటమి తర్వాత మైక్ టైసన్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు జరిగిన బౌట్‌లో తలపడటం కోసం మైక్ టైసన్ సుమారు రూ.168 కోట్లు, జేక్ పాల్ దాదాపు రూ.337 కోట్లు పొందనున్నట్లు సమాచారం. ఈ పోరాటం వాస్తవానికి జూలై 20న జరగాల్సి ఉంది, అయితే టైసన్ అనారోగ్యం కారణంగా దానిని వాయిదా వేయాల్సి వచ్చింది. టైసన్ కడుపులో పుండుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు.

## తుది జట్టులో నితీశ్‌కు ఛాన్స్ ఇవ్వండి



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హోరాహోరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే గత రెండు ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ విజయఢంకా మోగించినప్పటికీ, ప్రస్తుతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకోవాలంటే భారత్ తీవ్రంగా శ్రమించాల్సిందే. టాస్, తుది జట్టు ఎంపిక నుంచి ఫీల్డింగ్ మోహరింపు వరకు పదునైన వ్యూహాలతో బరిలోకి దిగాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో టీమిండియా మేనేజ్మెంట్‌కు తుదిజట్టు ఎంపిక గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. కోచ్‌గా ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ఓడించిన అనుభవం రవిశాస్త్రికి ఉంది. అయితే ఈ ప్రముఖ వ్యాఖ్యాత.. రోహిత్ గైర్హాజరీ అయితే భారత తుదిజట్టు ఎంపిక ఎలా ఉండాలో వివరించాడు. ఆస్ట్రేలియాలో ఇండియా-ఏ తరఫున అభిమన్యు ఈశ్వరన్ నిరాశపరిచాడని, రోహిత్ గైర్హాజరీలో ఈ యువ ప్లేయర్‌ను ఓపెనర్‌గా పంపవద్దని చెప్పాడు. గత పర్యటనలో ఓపెనర్‌గా అనుభవం ఉన్న శుభ్‌మన్ గిల్‌ను యశస్వీ జైస్వాల్‌కు తోడుగా బరిలోకి దించాలని సూచించాడు. కేఎల్ రాహుల్‌ను వన్‌డౌన్‌లో పంపాలని రవిశాస్త్రి తెలిపాడు. ఫామ్, పరుగులను లెక్కలోకి తీసుకోకుండా కాళ్ల కదలికలు, టెక్నిక్ ఆధారంగా మూడో స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అన్నాడు. ఆ తర్వాతి బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను వరుసగా పంపించాలని పేర్కొన్నాడు. ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తుదిజట్టులో సెలక్ట్ చేయాలని వెల్లడించాడు. కేవలం ఒక్క స్పిన్నర్‌ను మాత్రమే తీసుకోవాలని, అలాగే పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వాలని సూచించాడు. రవీంద్ర జడేజా లేదా వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరికి అవకాశం ఇవ్వాలని రవిశాస్త్రి అన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లతో పాటు నితీశ్ రెడ్డి పేస్ బాధ్యతల పంచుకుంటాడని తెలిపాడు. నితీశ్ మంచి స్పెల్స్‌తో పాటు బ్యాటింగ్ చేయగలడని, గత పర్యటలో శార్దూల్ ఠాకూర్ పోషించిన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించగలడని శాస్త్రి తెలిపాడు. రవిశాస్త్రి సూచించిన భారత తుది జట్టు: శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్.

## నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను

**తెలుగు కుర్రాడు తిలక్ వర్మ**



జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెస్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్క్‌లతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు."గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609